# రుణమాఫీతో రైతుల్లో సంతోషం






◆ లోపలి పేజీల్లో...



ప్రజాజ్యోతి
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | 19 | జులై | 2024 ◆ పేజీలు : 8



# బజారు పాలవుతున్న.. బండ...

2 లో..

సబ్సిడీ గ్యాస్ అంతా బ్లాక్ మార్కెట్లో విక్రయాలు

ప్రభుత్వ సబ్సిడీని సొమ్ము చేసుకుంటున్న డీలర్లు

తోపుడు బండ్ల నుండి రెస్టారెంట్ల వరకు డొమెస్టిక్ సిలిండర్ వాడకం

పక్క దారి పడుతున్న సబ్సిడీ సిలిండర్లు

పట్టించుకోని పౌరసరఫరాల అధికారి

ప్రభుత్వాలు ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు పక్కదారి పడుతున్నాయి. సామాన్యులకు అందిస్తున్న సబ్సిడీ గ్యాస్ బజారు పాలవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం గృహ అవసరాల కోసం వినియోగదారులకు వివిధ ఎల్పీజీ డీలర్ల ద్వారా అందిస్తున్న సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు మణుగూరు సబ్ డివిజన్ వ్యాప్తంగా పక్కదారి పడుతూ యధేచ్ఛగా బ్లాక్ మార్కెట్ కు తరలిపోతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

◆ మణుగూరు, ప్రజాజ్యోతి

# లోతట్టు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుతో కలిసి వరద పరిస్థితిని పరిశీలించిన స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

పెదవాగు ప్రాజెక్టు వద్దకు చేరుకొని పరిస్థితిని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ జితేష్, ఎస్పీ రోహిత్ రాజ్





2 లో...



# దంచికొట్టిన వాన



పొంగి ప్రవహించిన వాగులు వంకలు

అలుగు పారిన చెరువులు

పలు గ్రామాలకు నిలిచిపోయిన రాకపోకలు

విద్యుత్ సరఫరాలో అంతరాయం

*అశ్వారావు పేట, జూలై 18, ప్రజాజ్యోతి:*

నియోజకవర్గ వ్యాప్తంగా వర్షం దంచికొట్టింది. బుధవారం సాయంత్రం ప్రారంభమైన వర్షం గురువారం రాత్రి వరకు కురిసిన భారీ వర్షానికి వాగులు, వంకలు పొంగి ప్రవహించాయి. రాత్రంతా కురిసిన వర్షంతో వాగుల్లో వరద ఉధృతి పెరగడంతో పలుమార్గాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. పలుచోట్ల విద్యుత్ స్తంభాలు విరిగిపడడం ట్రాన్స్ ఫారమ్ లు నీటిలో మునిగిపోవడంతో విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడడంతో పల్లెలు, పట్టణాల్లో అంధకారం నెలకొంది. బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోని ప్రభావంతో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. నియోజకవర్గంలోని అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి, చంద్రుగొండ, దమ్మపేట, అశ్వారావుపేట మండలాల్లో భారీవర్షం వలన రహదారుల వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారవడంతో ఏజెన్సీ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.మండలంలోని పెదవాగు ప్రాజెక్టు వద్ద వరదనీరు ఉధృతి దాల్చడంతో పలువురు పశువుల కాపరులు, రైతులు వరదలో చిక్కుకుపోగా వారందరినీ ఎన్ డిఆర్ఎస్ సిబ్బంది సురక్షితంగా కాపాడారు. వేలేరుపాడు సరిహద్దులను అల్లూరి సీతారామరాజు నగర్ వద్ద ఒకరు వరద ఉధృతి కొట్టుకి వెళ్లడంతో స్థానిక గ్రామాల ప్రజలు కారులో ఐదుగురిని కాపాడారు.



# లోతట్టు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**అశ్వారావు పేట, జూలై 18, ప్రజాజ్యోతి:**

బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే జారే ఆది నారాయణ అన్నారు. గుమ్మడవల్లి వద్ద వరద ముంపు ప్రాంతాలను, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రక్రియను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుతో కలిసి ఆయన పరిశీలించారు. సహాయక చర్యల్లో ఎటువంటి అలసత్వం ప్రదర్శించకుండా అధికారులు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకుంటూ ప్రజలకు ఏ ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.

## అప్రమత్తమైన జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్

అశ్వారావుపేట మండలంలోని వరద ఉధృతికి పెద్దవాగు ప్రాజెక్టు వద్ద ఆందోళనకర పరిస్థితులు నెలకొనడంతో జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఎస్పీ రోహిత్ రాజ్ అప్రమత్తమై ఎన్ డిఆర్ఎస్ సిబ్బందితో పాటు స్థానిక అధికారులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. ఇబ్బందికర పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. వాగులు ఉధృతంగా ప్రవహించటం వల్ల ఎట్టి పరిస్థితుల్లో వాటిని దాటే ప్రయత్నం చేయొద్దని సరిహద్దు ప్రాంత గ్రామాల ప్రజలను హెచ్చరించారు. వరద ప్రభావం తగ్గే వరకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు.



# బజారు పాలవుతున్న బండ

**మణుగూరు టౌన్, జులై 18, ప్రజాజ్యోతి**

పినపాక నియోజక వర్గం పరిధిలో పదుల సంఖ్యలో గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ఏజెన్సీలువెలిశాయి. డీలర్లు వారి ఆర్థిక ప్రయోజనాల కోసం సబ్సిడీ సిలిండర్లను బ్లాక్ మార్కెట్కు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. మధ్య తరగతి ప్రజలకు అందాల్సిన సబ్సిడీ గ్యాస్ సిలిండర్లుతోపుదుబండ్లు, హోటల్లు, రెస్టారెంట్లకు పరిమితమవు తున్నాయి. మణుగూరు సబ్ డివిజన్ లో మూడు గ్యాస్ ఏజెన్సీలు ఉన్నాయి వాటికి అనుబంధంగా కొందరు పలు గ్రామాలలో బ్రాంచ్ లను ఏర్పాటు చేసుకొని విక్రయాలు చేపడుతున్నారు. ప్రభుత్వం ప్రజలకు సబ్సిడీపై సరఫరా చేసే గ్యాస్ సిలిండర్లను అక్రమ సంపాదమేధ్యేయంగా పలువురు డీలర్లు, హోటళ్లకు, రెస్టారెంట్లకు పెద్ద సంఖ్యలో బ్లాక్ మార్కెట్ కి తరలించి, డబుల్ రేటుకి విక్రయిస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నారనే విమర్శలు వెల్లవెత్తుతున్నాయి. మండల కేంద్రాలతో పాటు వివిధ గ్రామల్లోని హోటళ్ళు, రెస్టారెంట్లు,



బార్లు, ఫుడ్ సెంటర్లలో ఎక్కడ చూసినా గృహ అవసరాల కోసం వినియోగించే సబ్సిడీ సిలిండర్లే దర్శనమివ్వడం గ్యాస్ డీలర్లు బ్లాక్ దందాకు అద్దం పడుతుంది.

## రవాణా చార్జీల పేరుతో అదనంగా వసూళ్లు

గ్యాస్ ఏజెన్సీల నిలువు దోపిడీకి గ్రామీణ ప్రాంతాల సామాన్య ప్రజల విలవిలలాడుతున్నారు. రవాణా చార్జీల పేరుతో సిలిండర్ పై 50 రూపాయల నుండి 60 రూపాయల వరకు అధిక ధరలు వసూళ్లు చేస్తున్నా..అధికారులు కనీసం పట్టించుకోవడం లేదనే విమర్శలు తలెత్తుతున్నాయి. గ్యాస్ చమురు సంస్థలు ఏజెన్సీల వారీగా రవాణా చార్జీలు కలుపుకుని మొత్తం 970 రూపాయలకు సిలిండర్ సప్లై చేయాలనే నిబంధనలు ఉన్నా రవాణా చార్జీలు అంటూ గ్యాస్ ఏజెన్సీలు కొత్త రకం దోపిడీకి పాల్పడుతున్నాయని ప్రజలువాపోతున్నారు. పట్టణంలో మూడు గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు సిండికేట్ లాగా ఏర్పడి రవాణా చార్జీల పేరుతో ఇష్టం వచ్చినట్లు అధిక వసూళ్లకు పాల్పడుతున్నారని, వినియోగదారులు గగ్గోలు పెడుతున్నారు.

## అధికారుల చర్యలు శూన్యం

సామాన్య కుటుంబాలు నిత్య అవసరాలకు వాడుకునే వంట గ్యాస్ పక్కదారి పట్టి కమర్షియల్ గా వాడుతుంటే పరివేక్షించాల్సిన సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తూ ఏజెన్సీలకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారని, డీలర్లకు అధికారులకు మధ్య నెలవారి ఒప్పందాలు కుదరడంతోనే గ్యాస్ అక్రమ వ్యాపారం అడ్డూ అదుపూ లేకుండా సాగుతుందనే వాదన బలంగా వినిపిస్తుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సబ్సిడీ గ్యాస్ సిలిండర్స్ పక్కదారి పట్టకుండా చర్యలు చేపట్టాలని, అక్రమాలకు పాల్పడుతున్న ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల్లో సకల సౌకర్యాల కల్పనకు కృషి ..

**ప్రభుత్వ విద్యపై నమ్మకాన్ని కలిగించాలి ..**

**ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం జూలై 18, ప్రజాజ్యోతి**

ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నాని, ఇప్పటికే నియోజకవర్గంలోని కళాశాలలు, పాఠశాలలకు అదనపు తరగతి గదులు, సైన్స్ ల్యాబులు, నూతన భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయించడం జరిగిందని స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో రూ.5 లక్షల నిధులతో నిర్మించనున్న రోడ్డు, ఏర్పాటు చేయనున్న తాగునీరు



బోరుకు గురువారం అయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా కూనంనేని మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థల్లోని నాణ్యమైన విద్య లభిస్తుందనే నమ్మకాన్ని విద్యార్థుల తల్లిదండ్రుల్లో కల్పించాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో పేద విద్యార్థులే చదువుతారని భావన తొలిగినప్పుడే ప్రభుత్వ విద్యాసంస్థలు బలోపేతం అవుతాయని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలతోపాటు, పాలిటెక్నిక్, ఐటిసి, జూనియర్, డిగ్రీ కళాశాలు, పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరుకోవడంతో నూతన భవనాలు నిర్మించేందుకు, సౌకర్యాల కల్పించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి మంజూరికోసం రాష్ట్ర ముఖ్యమంత్రికి, సంబంధిత శాఖ మంత్రికి, ఉన్నతాధికారులకు లేఖలు అందించామని తెలిపారు. శంకుస్థాపన చేసుకున్న పనులు త్వరితగతిన పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటి మొక్కల ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కమిషనర్ శేషాంజన్ స్వామి, డీఈ రవికుమార్, ఏఈ రాము, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, ధర్మరాజు, పల్లపు లక్ష్మణ్, కళాశాల ప్రిన్సిపాల్ కత్తి రమేష్, వైస్ ప్రిన్సిపల్ జాస్తి రమేష్ బాబు, నాయకులు వాసిరెడ్డి మురళి సిబ్బంది పాల్గొన్నారు.

# రుణమాఫీతో రైతుల్లో సంతోషం

**ఇల్లందు, జులై 18, ప్రజాజ్యోతి:**

రాష్ట్రంలో రైతు రుణమాఫీ చేయడంతో రైతుల్లో సంతోషం వెదజల్లుతుందని జిల్లా కలెక్టర్ జితేష్వీ. పాటిల్ అన్నారు. గురువారం స్థానిక సుదిమళ్ల రైతు వేదికలో జరిగిన రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని హైదరాబాద్ నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇతర మంత్రులు, అధికారులు వీడియోకాన్ఫిరెన్స్ ద్వారా రైతులతో మాట్లా డారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఏకాకలలో రైతు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో వరం



గల్ డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో రైతు రుణమాఫీ చేయడం జరిగిందని, దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని స్పష్టమైందన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా మాయమాటలు చెప్పలేదని, ఇచ్చిన మాట నిలుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. ఎన్నికల్లో లబ్ది పొందడం కొసమే రైతు రుణమాఫీ హామీ ఇచ్చారని గత ప్రభుత్వంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ విమర్శలు చేసిందని, నేటితో వారి విమర్శలకు చెక్ పడిందని పేర్కొ న్నారు. ఎకకాలంలో రైతు రుణమాఫీ చేయడం జరిగిందని, గతంలో కేంద్రంలో ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్, ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మాత్రమే జరిగిందని గుర్తుచేశారు. అనంతరం రైతు వేదిక వద్ద నుండి కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు ర్యాలీగా కరెంట్ ఆఫీస్ కు చేరుకొని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జిల్లా అధికారి బాబురావు, ఇల్లందు ఏడిఏ వాసవిరాణి, ఏఓ సతీష్, యంపిఓ చిరంజీవి, యంపిపి చీమల నాగరత్నమ్మ, వైస్ ఎంపీపీ మండల రాము, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, రైతులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# అమ్మ మాట - అంగన్వాడీ బాట



**ఆళ్ళపల్లి, జులై18, ప్రజాజ్యోతి:**

మర్కోడు సెక్టర్ లోడ్డిగూడెం అంగన్వాడి కేంద్రములో అమ్మ మాట .అంగన్వాడి బడి బాట కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమము సందర్భంగా 2 సవత్సరం నిండిన పిల్లలను వెంటనే అంగన్వాడీ కేంద్రం వద్దకు పంపించాలి అంగన్వాడీ కేంద్రములో ఆట పాటల తో పాటు విద్య ఇంగ్లిష్ విద్య చెప్పటం జరుగుతుంది అని గ్రామస్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కోడు అంగన్వాడి సూపర్వైజర్ స్కూల్ టీచర్ టి.నాగులు అంగన్వాడి టీచర్ పి.విజయ. సీహెచ్.రాణి కే.సత్యవతి.ఎన్.అన్నపూర్ణ .కోటమ్మ ఆశ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సంఘటితమైతేనే సమస్యలకు పరిష్కారం

**సమిష్టి నిర్ణయాలతో సంఘాన్ని బలోపేతం చేయాలి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**



*కొత్తగూడెం, జూలై 18, ప్రజాజ్యోతి:*

చిరువ్యాపారులు చేసుకొని జీవనం సాగించే వారు సంఘటితంగా ఉంటేనే వారు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం 'శేష గిరిభవన్'లో గురువారం జరిగిన ఏఐటీయూసీ అనుబంధ చికెన్ షాప్స్ ఓనర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ మహాసభకు అయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. భవన నిర్మాణ రంగ సంక్షేమ చట్టం తరహాలో చిరు వ్యాపారులకోసం సంక్షేమ చట్టం ఏర్పాటు చేయాలనీ ఏఐటీయూసీ అనాదిగా పోరాడుతోందని తెలిపారు. ఏఐటీయూసీ, సిపిఐ పోరాటాల ఫలితంగానే కార్మికవర్గానికి, ఉద్యోగులకు అనేక హక్కులు, చట్టాలు ఏర్పడ్డాయని, కార్మికులు, ఉద్యోగులు అనుభవిస్తున్న ప్రతి హక్కు, సౌకర్యం వెనుక ఏఐటీయూసీ, సిపిఐ కృషి ఉందని తెలిపారు. చిరు వ్యాపారులను ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని, బ్యాంకుల ద్వారా వ్యాపారాభివృద్ధి రుణాలు అందజేయాలని, ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల్లో చిరు వ్యాపారులకు, కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఏఐటీయూసీ అనుబంధ సంఘాలు సమిష్టి నిర్ణయాలతో తమ సంఘాలను బలోపేతం చేయాలనీ, సంఘాల నాయకులు కార్మికులకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించాలని సూచించారు. అనంతరం అసోసియేషన్ నూతన కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, జిల్లా కార్యదర్శి గెడ్డాడు నగేష్, కౌన్సిలర్ బోయిన విజయకుమార్, నాయకులు నేరెళ్ల రమేష్, పిడుగు శ్రీనివాస్, చిరు వ్యాపారులు, కార్మికులు ఎస్ కె మహబూబ్, ఎండి హబీబ్, నాసర్, బోయపాటి శ్రీను, జగన్, కుమార్, సాదిక్, రాంబాబు, ఎస్ కె ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల కార్టన్ సెర్చ్

**–నెంబర్ ప్లేట్ లేని 50 ద్వీచక్ర వాహనాలు సీజ్**

*ఇల్లందు, జులై 18, ప్రజాజ్యోతి:*





మండల పరిధి బాలాజీ నగర్ గ్రామ పంచాయతీలో గురువారం తెల్లవారుజామున పోలీసులు కార్టన్ సెర్చ్ నిర్వహించారు. నెంబర్ ప్లేట్ లేని 50 ద్వీచక్ర వాహనాలను సీజ్ చేసినట్టు డిఎస్పి ఎన్. చంద్రభాను తెలిపారు. ఈసందర్భంగా ఇల్లందు డిఎస్పి మాట్లాడుతూ మండలంలోని ఆజాద్ నగర్ కాలనీలో నాకాబంది, క్యాషియో చేయటం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ సార్ ఆదేశాల మేరకు ఇల్లందు సిఐ, కొమరారం ఎస్ఐ, పోలీస్ స్టేషన్ సిబ్బంది, స్పెషల్ పోలీసులు సుమారు 60 మందితో ఆజాద్ నగర్ ను చెక్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ నాకాబంధులో నెంబర్ ప్లేట్ లేని 50 వాహనాలు, కొత్త వ్యక్తులను అనుమానుతులను గుర్తించి చెక్ చేయడం జరిగిందన్నారు. ఏరియాలకు వచ్చే కొత్త వ్యక్తులు, అనుమానితుల గురించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఆజాద్ నగర్ లో ఎవరైనా మాదకద్రవ్యాలు, గుట్కా, సారాయి విక్రయాలు, రవాణా జరిగిన సమాచారం ఇవ్వాలని, వారి వివరాలను గొప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. అదేవిదంగా కొత్త చట్టాలపై అవగాహన కల్పిస్తూ డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ లేకుండా వాహనాలను నడపవద్దని, నెంబర్ ప్లేట్లు సరిగా లేని వాహనాలకు సీజ్ చేస్తామన్నారు. మరికొన్ని వాహనాలకు జరిమాన విధించినట్లు తెలిపారు. ముఖ్యంగా ఆజాద్ నగర్ లో యువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని, గంజాయి, సారాయి, ఆల్కాహల్ కు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సిఐ బత్తుల సత్యనారాయణ, కొమరారం ఎస్సై, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగుల సామాజిక సేవలు స్ఫూర్తిదాయకం

*మణుగూరు రూరల్, జులై 18, ప్రజాజ్యోతి :*



సింగరేణి ఉద్యోగుల సామాజిక సేవలు స్ఫూర్తిదాయకమని మణుగూరు ఏరియా ఎస్ టు జి ఎం డి శ్యాంసుందర్ ప్రశంసించారు, స్థానిక ఓసి–2 రిలేసి డంపర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న ఎండి అహ్మద్ తమ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సంతోష్ నగర్ శ్రీ విద్యాభ్యాస (పూర్వ బాలవెలుగు) పాఠశాలకు గురువారం నాడు రెండున్నర క్వింటాళ్ల బియ్యాన్ని వితరణగా అందజేసే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు, పనిపట్ల అంకితభావంతో పాటు సాటివారిని ఆదుకోవాలనే తలంపు ఉన్న అహ్మద్ ను సహకరిస్తున్న ఆయన కుటుంబ సభ్యులను అభినందించారు, మణుగూరు సమీప గ్రామాలకు చెందిన ఆదివాసి గిరిజన మరియు అనాధ పిల్లలను, బాల కార్మికులను చేరదీసి వారికి చదువు తోపాటు కళలు, క్రీడలలో తగు శిక్షణ ఇచ్చి ప్రవేశ పరీక్ష ద్వారా ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చేర్పించే వరకు పాఠశాల నిర్వాహకులు ఏ రకంగా కష్టపడుతున్నారు, అనే అంశం పై ఆయన నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు, సింగరేణి సేవా సమితి సభ్యులు యస్ డి నా సర్ పాషా సమన్వయంతో సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు అందిస్తున్న ప్రధాన సహకారం తోటే ఈ మహా యజ్ఞం కొనసాగించగలుగుతున్నామని ఆయన తెలిపారు, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్ని దానాల కన్నా విద్యాదానం గొప్పదని ఆయన అందరిని అభినందించారు, దాతలు అందిస్తున్న సహకారంతో విద్యార్థిని విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సేవా సమితి సభ్యులు యస్ డి నా సర్ పాషా, అంగోత్ మంగీలాల్ పాఠశాల నిర్వాహకులు బి జగన్మోహన్ రెడ్డి, సిబ్బంది సుహాసిని దేవి, స్వాతి, రాధ పాల్గొన్నారు.

## బొల్లి రాజును పరామర్శించిన మడత

*ఇల్లందు, జులై 18, ప్రజాజ్యోతి:*



ఖమ్మం పట్టణంలోని గణేష్ చెస్ట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన బొల్లి రాజును గురువారం ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ పరామర్శించారు. బొల్లి రాజు ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని ఆస్పత్రి వైద్యులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని కోరారు.

## మాదకద్రవ్యాల నివారణకు సమష్టి గా కృషి చేయాలి : సిఐ శివప్రసాద్




*కొత్తగూడెం, జూలై 18, ప్రజాజ్యోతి:*

మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమ వుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని 3టౌన్ సీఐ శివప్రసాద్ అన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, డిఎస్పీ అబ్దుల్ రెహ్మాన్ ఆదేశాల మేరకు రామచంద్ర హైస్కూల్ విద్యార్థులతో గురువారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగంతో పిల్లల భవిష్యత్ అంధకారంగా మారుతుందని, వాటికి దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్ కు అలవాటుపడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. మత్తు పదార్దాల వల్ల జరిగే అనర్దాలను విద్యార్థులు తమ తల్లితండ్రులకు వివరించాలని, మత్తు పదార్దాలకు సంబందించిన సమాచారం తెలిస్తే సమీపంలో పోలీస్ వారికి తెలియజేయాలని సూచించారు

## పాషా దీక్షకు బిఆర్ఎస్ సంపూర్ణ మద్దతు



*ఆళ్ళపల్లి. జులై18. ప్రజాజ్యోతి:*

బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాయం నరసింహారావు జాకారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేస్తున్న 108 రోజుల ఫలహారదీక్షకు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఆళ్లపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పాయం నరసింహారావు అన్నారు. ఓల్డ్ పెన్షన్ స్కీం మరియు టీచర్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో ఎస్ సి టి లకు ఓటు హక్కు తదితర న్యాయపరమైన హక్కుల కోసం దీక్ష చేస్తున్న పాషాను ఈ సందర్భంగా పాయం అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆళ్లపల్లి మండల బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు కొమరం వెంకటేశ్వర్లు, నడిమిగూడెం మాజీ సర్పంచ్ కొమరం నరసింహారావు, బిఆర్ఎస్ యువజన అధ్యక్షులు కొమరం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రేణుకా చౌదరిని కలిసిన గోచికొండ శ్రీదేవి

*ఇల్లందు, జులై 18, ప్రజాజ్యోతి:*



రాజ్యసభ సభ్యురాలు, మాజీ కేంద్ర మంత్రి గారపాటి రేణుక చౌదరిని గురువారం మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవి ఖమ్మంలో కలిశారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థాన లడ్డుప్రసాదాన్ని అ ంద జేశారు. ఇల్లందు నియోజకవర్గ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి న్యాయం చేస్తారని తెలిపారు.

## పట్టణంలో బస్ షెల్టర్స్ నిర్మాణం చేపట్టాలి :దుర్గ్యాల సుధాకర్



*మణుగూరు రూరల్, జులై 18, ప్రజాజ్యోతి:*

పట్టణంలో అంబేద్కర్ సెంటర్లో బస్సు షెల్టర్ నిర్మాణం చేపట్టి, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలని సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ విజ్ఞప్తి చేశారు. గురువారం నాడు సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మణుగూరు మండలం అత్యధిక జనాభా ఉన్నటువంటి ప్రాంతం సుమారు మండలంలో 50వేల మంది నివాసం ఉంటున్నటువంటి ప్రాంతం. నియోజకవర్గానికి హెడ్ క్వార్టర్, కావడంతో ఎక్కువగా రావడానికి. బయట మండలాలకు వెళ్లాలన్న,చుట్టుపక్కల ఉన్నటువంటి గ్రామాల ప్రజలు వ్యాపారాలకు మణుగూరు పట్టణానికి రావాల్సి ఉంటుంది , మణుగూరుపట్టణ ప్రజలు బయటకు వెళ్లాలన్న సరైన బస్సు షెల్టర్ నిర్మాణం లేదు , చదువుకోడానికి విద్యార్థులు, సుదూర ప్రాంతాలకు వెళ్లాలంటే, ప్రయాణికులకు ,విద్యార్థులకు అనువుగా బస్ షెల్టర్స్ నిర్మాణం లేదని ,సురక్ష బస్టాండ్ దగ్గర ఎక్కాలని, అక్కడినుండి మధ్యలో సిపిఐ కార్యాలయం( వేణు రెస్టారెంట్ ), దగ్గర స్టాప్ ఉందని, కానీ బస్ షెల్టర్ ఏమీ లేదని, అక్కడనుండి అంబేద్కర్ సెంటర్లోటీ స్టాల్ దగ్గర గతంలో బస్సు షెల్టర్ నిర్మాణం ఉండేదని, రోడ్డు వెడల్పులో భాగంగా బస్ షెల్టర్ నిర్మాణం తీసివేయడం జరిగిందని, అప్పటినుండి ప్రయాణికులు , విద్యార్థులకు,ఇబ్బందిగా మారిందని, ఎండాకాలం ఎండలో ఉండాలంటే ఇబ్బందికరంగా, నేడు వర్షాకాలం కావడంతో ప్రయాణికులు షాపుల ముందు నిల్చలేక వర్షాల్లో తడిచి చెట్లకిందనే నిలబడి ఇబ్బందులు పడుతున్నారని ,ప్రయాణికులు ఈ విషయంపై ఎన్నిసార్లు చెప్పినా అధికారులు స్పందన కరువైందని, ఎండలో ఎండుతూ వానలో తడుస్తూ ప్రయాణికులు విద్యార్థులు అనేక అగచాట్లు పడుతున్నారని, దీనికి సంబంధించినటువంటి మున్సిపల్ కమిషనర్ గారు, తాహసిల్దార్,గారు ఎంపీడీవో గారు దృష్టి సారించాలని , ఆర్టీసీ డిఎం కూడా చొరవ చూపాలని పట్టణ ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలని, వెంటనే బస్సు షెల్టర్ నిర్మాణం చేపట్టగలరని ప్రభుత్వాన్ని ,అధికారులని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు సొందే కుటుంబరావు, కార్యవర్గ సభ్యులు తోట రమేష్, ఎస్వీ నాయుడు, జక్కుల రాజబాబు, కొత్తపల్లి సీతారాములు ,చింతల దశరథ0, కన్నె బోయిన ప్రసాద్, ఆదర్ల రాములు, తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం ప్రమాదనికి యజమాన్యమే భాధ్యత వహించాలి : వి.కృష్ణంరాజు

*మణుగూరు రూరల్, జూలై 18, ప్రజాజ్యోతి:*



యాజమాన్యం కార్మికుల పై తెస్తున్నా వత్తిడి,షిఫ్ట్ మార్పు ల వల్లనే కార్మికులు మానసిక ఆవేదన గురి అవుతు సింగరేణి లో ప్రమధాలు జరుగుతున్నాయిని మణుగూరు ఐఎన్టియుసి ఉపాధ్యక్షులు కృష్ణంరాజు అన్నారు. మణుగూరులో కూడా యజమాన్యం ఇటువంటి వాటినీ అవలంబిస్తుంది అని ఆనారోగ్య సమశ్యలతో ఉన్న కార్మికులను సైతం ఎ మత్రం కనికరం లేకుండా షిఫ్ట్ లాలో మార్పులకు పల్పాడుతుంధి అన్నారూ, రామగుండం ocp-2 ప్రమాదంలో ఇద్దరు సింగరేణి కార్మికులు మృతి చేందడం షిఫ్ట్ మారుపిడి లో భాగమేనని అన్నారు యాజమాన్యం ఇటువంటి ఆలోచనలు విరమించుకోవాలని లేనిపక్షంలో మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని అన్నారు,యజమాన్యం రెడ్ కార్డ్, పసుపు కార్డు అంటు కార్మికులను భయందోళనలకు గురి చేస్తు భద్రత పై నిర్లక్ష్యం చేస్తున్నారు అన్నారు, ఈరోజు జరిగిన ప్రమాదానికి కారకులైన అధికారులపై తగు చర్యలు తిసుకోవాలి అన్నారు, ప్రమధంలో మృతి చెందిన కార్మికుల కుటుంబానికి అర్హతగలవారికి తక్షణమే ఉద్యోగం కల్పించాలని అన్నారు 1కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి అన్నారు, ఇప్పటికైనా యజమాన్యం కార్మికులపై కక్ష్య సాధింపు చర్యలు మనుకొని భద్రత పై దృష్టిసరించలన్నారు. ఈకార్యక్రమంలో INTUC నాయకులు గట్టయ్య యాదవ్, ఎస్.రాములు, బుర్రా వెంకటేశ్వర్లు ,సంతోష్ చరణ్ తధితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ పథకం అమలుపై బ్యాంకులు అధికారులతో సమీక్ష

### సమావే కలెక్టర్ జితేష్ వి. పాటిల్



*భద్రాద్రి కొత్తగూడెం, 18 జులై, ప్రజాజ్యోతి:*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు రుణమాఫీ పథకం జిల్లాలో అమలుపై అన్ని బ్యాంకుల అధికారులతో గురువారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లోని ఐదు నియోజకవర్గాల్లో లక్ష రూపాయలు లోపు రుణాల మాఫీ క్రింద 28018 మంది లబ్ధిదారులను గుర్తించినట్లు తెలిపారు. ఈరోజు గుర్తించిన లబ్ధిదారులందరికీ తమ యొక్క బ్యాంక్ అకౌంట్లో రుణమాఫీ డబ్బులు జమవుతాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అన్ని బ్యాంకుల అధికారులు రుణమాఫీ డబ్బులను రైతులకు అందించాలని మరే ఇతర రుణములకు ఈ డబ్బులను నిలుపదల చేయరాదని బ్యాంక్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రైతులు రుణమాఫీ పథకం డబ్బులను ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. రుణమాఫీ పథకం కింద భూమి కలిగి ఉన్న రైతు ప్రతి కుటుంబానికి రెండు లక్షల వరకు రుణమాఫీ వర్తిస్తుందని ఆయన తెలిపారు. 12-12-2018 వ తేదీన లేదా ఆ తర్వాత మంజూరు అయినా లేక రెన్యువల్ అయినా రుణాలకు మరియు 09-12-2023 తేదీ నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రైతు రుణమాఫీ పథకంలో భాగంగా ఈరోజు లక్ష రూపాయల లోపు రుణాలు అన్నీ మాఫీ అవుతాయని తెలిపారు. పంట రుణమాఫీ పథకం గురించి సందేహాలు, ఇబ్బందుల పరిష్కారానికి పరిష్కార విభాగము ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు తమ ఇబ్బందులను ఈ పరిష్కార విభాగంలో పరిష్కరించుకోవచ్చని తెలిపారు. దీనిలో భాగంగా హెల్ప్ డెస్క్ నెంబర్లను ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. రాజేశ్వర్ జూనియర్ అసిస్టెంట్ 7416442798 మరియు అశోక్ కుమార్ వ్యవసాయ అధికారి 9550226672 సంప్రదించి రైతులు వారి సందేహాలను నివృత్తి చేసుకోవాల్సిందిగా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ రెడ్డి మరియు అన్ని బ్యాంకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై వైద్య ఆరోగ్య శాఖా సిబ్బందిని అప్రమత్తం చేయండి: చైర్మన్ కొత్వాల

*పాల్వంచ, జూలై 18, ప్రజాజ్యోతి:*



రానున్న వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ఏర్పడే సీజనల్ వ్యాధుల నివారణకు వైద్య ఆరోగ్య శాఖా సిబ్బందిని అప్రమత్తం చేయాలనీ డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి భాస్కర్ నాయక్ ను కోరారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలోని డీఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు కలిసి వైద్య శాఖాధికారికి వినతిపత్రం సమర్పించారు. ఆయనను కొత్వాల శాలువా, బొకేలతో సత్కరించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుత తరుణంలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయని, అన్ని ప్రాంతాలు జలమయమవుతున్నాయని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కూడా అధిక వర్షపాతం నమోదు అవుతున్నాయని, జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని తెలిపారు. ఇటీవల పాల్వంచ మండలం పరిధిలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన ఉల్వనూరు బంజర పంచాయతీ పరిధిలోని చిరుతానిపాడు గ్రామంలో వింత అంటూ వ్యాధి సోకి ఏజెన్సీ ప్రాంతం యావత్తు భయకంపితులవుతున్నారన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎక్కువ శాతం ఏజెన్సీ గ్రామాలే ఉన్నాయని, ఎక్కువగా గొత్తి కోయలు నివసిస్తూ ఉంటారని, అంటూ రోగాలు సోకి ప్రజలు వ్యాధి గ్రస్తులయ్యే ప్రమాదం ఉందన్నారు. వెంటనే అన్ని మండలాలలోని వైద్య సిబ్బందిని అప్రమత్తం చేయాలనీ జిల్లా వైద్య శాఖాధికారిని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై.వెంకటేశ్వర్లు, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్, శిరసాని రమణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికై చేపట్టే ధర్నాను జయప్రదం చేయండి



*చర్ల, జులై 18, ప్రజాజ్యోతి:*

చర్ల మండల పరిధిలో ఉన్న చీమలపాడు మొగళ్ళపల్లి, గొం పల్లి, తేగడ ,దండిపేట కాలనీ, సి . కత్తిగూడెం,లింగాపురం పాడు, పలు గ్రామాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ మండల నాయకత్వం గురువారం నాడు గ్రామాలను సందర్శించి, ఆ పార్టీ మండల కార్యదర్శి కొండ కౌశిక్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చర్ల మండలంలో జులై 22 వ తారీఖున స్థానిక తాహశీల్దార్ కార్యాలయం నందు ప్రజా సమస్యలు , రేషన్ కార్డుల మంజూరు, కొత్త పింఛన్లు మంజూరి, ఇందిరమ్మ ఇల్లు మంజూరి, ఇంటి స్థలాలు కోసం, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వందరోజులలో అమలు పరుస్తామని ఇచ్చిన హామీలలో ఒకటి, రెండు, మూడు మాత్రమే నెరవేర్చారు మిగతా హామీలను నెరవేర్చాలని పేర్కొన్నారు. సమస్యల హామీల పరిష్కారం కోరుతూ చర్ల మండలం కేంద్రంలో ధర్నా చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామాల నుండి ప్రజల అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు నాగమణి, కుమారి ,పున్నారావు ,సుశీల, జానకమ్మ, లక్ష్మి ,సమ్మక్క, ప్రశాంతి పాల్గొన్నారు.

## యూత్ లీడర్లు పిలుపు




*భద్రాచలం, జూలై 18, ప్రజా జ్యోతి;*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి అధ్యక్షులు ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోదేం వీరయ్య ఆదేశాల మేరకు భద్రాచలం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చింతిరాల సుధీర్ పత్రిక ప్రకటన విడుదల చేయడమైనది.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ మండలం స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. కావున ఉత్సాహవంతమైన యువకులు అత్యధికంగా ఈ యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేయడమైనది. రాహుల్ గాంధీ గారు కార్యకర్తల నుండి నాయకులని కార్యకర్తలే నాయకులను ఎన్నుకునే విధంగా ఈ ఎన్నికల విధానాన్ని రూపొందించడం జరిగింది ముఖ్యంగా ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం నాయకుల యొక్క అనుచరులు మాత్రమే పదవులకు అర్హులు కారని కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరైనా సరే నాయకులుగా ఎదగడానికి ఒక నిర్దిష్టమైనటువంటి విధానాన్ని ఏర్పాటు చేసి నాయకత్వ లక్షణాలు కలిగిన కార్యకర్తల నుండి నాయకులు రావాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించిన రాహుల్ గాంధీ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ..యువత పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు.

# ఎమ్మెల్యే కార్యాలయం ముందు వివోఏ ఆశల నిరసన






### - అసెంబ్లీ సమావేశాల్లో చర్చిస్తం : ఎమ్మెల్యే హామీ

*భద్రాచలం, జూలై 18, ప్రజా జ్యోతి*

భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు తమ డిమాండ్ల పరిష్కారం కోసం సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించిన వివో ఏ,లు ఆశా ,కార్యకర్తలు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ధర్నా నిర్వహించగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుగారు క్యాంప్ కార్యాలయానికి వచ్చి వారి సమస్యలు అడిగి తెలుసుకుని వారి వినతిపత్రాన్ని స్వీకరించినారు అనంతరం ఎమ్మెల్యే తెల్లం మాట్లాడుతూ వివో ఏలు అతి తక్కువ వేతనం కేవలం 5000 రూపాయలకే పనిచేయటం చాలా బాధాకరమని అలాగే ఆశా కార్యకర్తలు కూడా 24 గంటలు పని చేస్తున్నారని వారి సమస్యల మీద నాకు పూర్తి అవగాహన ఉందని నేను గతంలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో డాక్టర్ గా పనిచేసినప్పుడు వారి ఇబ్బందులు స్వయంగా పరిశీలించినానని వారి సమస్యలపై ఈనెల 24 నుండి జరగబోవు అసెంబ్లీ సమావేశాల్లో తప్పనిసరిగా ఈ సమస్యలను ప్రస్తావించి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చినారు. అనంతరం ఆశ వివో ఏ లను ఉద్దేశించి సిఐటియు జిల్లా కోశాధికారి జి పద్మ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబీ నర్సారెడ్డి లు మాట్లాడుతూ గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వివోఏలు ఆశాలు అనేక రోజులు సమ్మె చేసి ఆ సమ్మె సందర్భంగా ఆనాటి ప్రభుత్వం ఇచ్చినటువంటి వాగ్దానాలను అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఆనాడు అనేక శిబిరాలకి కాంగ్రెస్ నాయకులు వచ్చి మేము అధికారంలోకి వస్తే తప్పనిసరిగా ఈ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినారు అని కావున తక్షణమే వివో ఏ లను ఆషా కార్యకర్తలను రెగ్యులర్ వర్కర్లుగా గుర్తించాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని, పని భద్రత కల్పించాలని, రావలసిన బకాయిలన్నీ వెంటనే విడుదల చేయాలని ,పని భారం తగ్గించాలని , డిమాండ్లతో ఈ ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నందున వీటిని వెంటనే ఆనాడు వాగ్దానం చేసిన ఈ ప్రభుత్వం అమలు జరపాలని ఈ ప్రభుత్వాన్ని కోరారు. ఈ నెల 24 నుండి జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో వీరి ఎజెండాలను పెట్టి చర్చించి పరిష్కరించాలని కోరారు. లేనియెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివో ఏ ల జిల్లా ట్రెజరర్ చంద్ర లీల భద్రాచలం అధ్యక్షురాలు వెంకటలక్ష్మి చర్ల అధ్యక్ష కార్యదర్శులు అనురాధ మీన ఆశ బాధ్యులు అలివేలు వెంకట నరసమ్మ సిఐటియు నాయకులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ రైతులకు వరం

### - రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



*పాల్వంచ, జూలై 18, ప్రజాజ్యోతి :*

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 2 లక్షల రుణమాఫీ పథకం రైతులకు వరం అని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాస రావు అన్నారు. గురువారం పాల్వంచ మండలం జగన్నాధపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు సంబురాలు నిర్వహించారు. భారత పార్లమెంట్ ప్రతిపక్షనేత (లీడర్ ఆఫ్ అపోజిషన్), అఖిల భారత కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ల ఫ్లెక్సీ లకు పాలాభిషేకం చేశారు. కృతజ్ఞత ప్రదర్శన నిర్వహించారు. బాణాసంచా పేల్చారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిధిగా కొత్వాల ప్రసంగిస్తూ ఎన్నికల వాగ్ధానాలలో భాగంగా కాంగ్రెస్ ప్రకటించి, ఆచరణలో పెడుతున్న 2 లక్షల రూపాయల రైతు రుణ మాఫీ చారిత్రాత్మకమన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1 లక్ష రూపాయల లోపు రుణమాఫీ సుమారు 28 వేల మంది రైతులకు సుమారు 132 కోట్ల రూపాయల లబ్ది చేకూరిందన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ పాలనా సాగిస్తున్నదన్నారు. ఆగస్టు 15 తేదీలోగా అర్హులైన వారందరికీ 2 లక్షల రూపాయల రుణ మాఫీ చేకూరుతుందన్నారు. అభివృద్ధి కాంగ్రెస్ కే సాధ్యం అని, కాంగ్రెస్ ప్రభుత్వం నిత్యం ప్రజల పక్షాన నిలబడి పరిపాలన సాగిస్తుందని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల అధ్యక్షులు కోండం వెంకన్న, సొసైటీ డైరెక్టర్లు కనగాల నారాయణ రావు, చౌగాని పాపారావు, భూక్యా కిషన్, జరబన సీతారాంబాబు, కాంగ్రెస్ నాయకులు ఎస్వీఆర్కే ఆచార్యులు, కాల్వ భాస్కరరావు, వై వెంకటేశ్వర్లు, బాలినేని నాగేశ్వరరావు, భువన సుందర్ రెడ్డి, మేదరమెట్ల వెంకటేశ్వర రావు, బద్ది కిషోర్, చింత నాగరాజు, కాపర్తి వెంకటాచారి, కలగట్ల నాగిరెడ్డి, సోమా వెంకట్ రెడ్డి, నందా నాయక్, ఉపేందర్ నాయక్, మూడు ఉషరాణి, గంధం నర్సింహారావు, బానోత్ బాలాజీ, రామ్మూర్తి, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్, వసుమల్ల సుందర్ రావు, కామాచారి, సతీష్, దేవా, ప్రసాద్, మసనం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

*భద్రాచలం, జూలై 18, ప్రజా జ్యోతి*

భద్రాచలంలో రాజు పేట కాలనీ లో రాత్రి నుంచి కురుస్తున్న వర్షానికి రోడ్ల పైకి వరద నీరు రావడాన్ని కాలనీ ప్రజలు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ప్రజలతో పాటు వారి కాలనీ కి వెళ్లి పరిస్థితులు తెలుసుకొని అధికారులు దృష్టికి తీసుకొని వెళ్లారు. వెంటనే స్పందించిన పంచాయతీ కార్య నిర్వహణ అధికారి శ్రీనివాసరావు సంఘటనా స్థలానికి వచ్చి డ్రైనేజ్ నీరు నిలవడానికి గల కారణాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. డ్రైనేజ్ వ్యవస్థ లేక ఇబ్బందులు జరుగుతున్నాయని తెలిపారు. వెంటనే డ్రైనేజ్ బ్లాక్ చేసిన ప్రదేశానికి వెళ్లి డ్రైనేజ్ బ్లాక్ చేసింది నిర్మాణాలు చేసిన వారు నిర్మాణాలను తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకి రాజు పేట కాలనీ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు.



## రేవంత్ రెడ్డికి పాలాభిషేకం



*బూర్గంపాడు, జూలై 18, ప్రజాజ్యోతి*

రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి బూర్గం పహాడ్ మండల కాంగ్రెస్ శ్రేణులు గురువారం పాలాభిషేకం నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి నీ గుర్తుచేస్తూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేయడంతో మండలం లోని కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేశారు. తమ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని మరోసారి రుజువైందని ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలి

### బిఆర్ఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పణ



*భద్రాచలం, జూలై 18, ప్రజా జ్యోతి*

భద్రాచలం గ్రామపంచాయతీలో జరుగుతున్న గ్రామసభ లో భద్రాచలం పట్టణంలో నెలకొన్న ప్రజా సమస్యలపై అన్ని వార్డులలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అదేవిధంగా గ్రామపంచాయతీలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి వార్డులో హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి మురుగు కాలువల మరమ్మతులు చేయడం ద్వారా వర్షాకాలం రోడ్ల మీదికి వరదరాకుండా .మురుగు నీటి వ్యవస్థ పై మాస్టర్ ప్లాన్ రూపొందించాలని వివిధ ప్రజా సమస్యలపై బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఆకోజు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజనల్ అధికారి దామోదర్ రావు కి వినతి పత్రం సమర్పించారు..సందర్భంగా రెవిన్యూ డివిజన్ అధికారి వినతి పత్రం తీసుకొని సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం కృషి చేస్తుందని అన్నారు. ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో బిఆర్ఎస్ మండల నాయకులు డానియల్ ప్రదీప్. కాపుల సూరిబాబు .గోసుల శ్రీనివాస్ .నరసమ్మ ఆదివాసి నాయకుడు కోర్స చిట్టిబాబు దొర ఉన్నారు.

## శేషిరెడ్డి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం



*దుమ్ముగూడెం, జూలై 18, ప్రజా జ్యోతి*

దుమ్ముగూడెం మండలం రామకృష్ణపురం గ్రామంలో అనుముల శేషిరెడ్డి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు. ఈ కార్యక్రమంలో పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, భీమవరపు వెంకటరెడ్డి, యలమంచి రవి కుమార్, రంగారెడ్డి, యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్ , మాచినేని భాను, పుల్లగిరి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు: నల్లపు దుర్గాప్రసాద్

**–ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం.....**

**–రైతు నేస్తం కాంగ్రెస్ ప్రభుత్వం.....**

*భద్రాచలం, జూలై 18, ప్రజా జ్యోతి*



చెప్పిన సమయం కంటే ముందే రైతు రుణమాఫీ చేస్తున్నామని గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారు ఉప ముఖ్య మంత్రి వర్యులు భట్టి విక్రమార్క గారు తెలిపిన విధంగా ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. చిత్తశుద్ధి ఉంటే ఏదైనా సాధ్యమేనని కాంగ్రెస్ ప్రభుత్వం నిరూపించింది. రేపటి రాజకీయ భవిష్యత్తు రుణమాఫీతో ముడిపడి ఉంది. ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వగా చెప్పిన దాని కంటే ముందే రుణ మాఫీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. రుణమాఫీ చేస్తామని చెప్తే ఇది అసాధ్యం అని చాలా మంది అన్నారు. కానీ చిత్తశుద్ధి ఉంటే అన్నీ సాధ్యమేనని కాంగ్రెస్ ప్రభుత్వం నిరూపించింది. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ 28 వేల కోట్లు కూడా రైతు రుణమాఫీ చేయలేకపోయారు.రైతు రుణ మాఫీ పై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంది కాబట్టే కష్టమైనా రుణమాఫీ చేస్తున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందిఅని ఈ సందర్భంగా తెలిపారు.

# రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే తెల్లం



*దుమ్ముగూడెం, జూలై 18, ప్రజా జ్యోతి*

దుమ్ముగూడెం మండలం నర్సాపురం గ్రామంలో రైతు వేదిక కార్యాలయంలో రైతు నేస్తం పథకం ప్రకారం రైతు రుణమాఫీ 2024 నిధుల విడుదల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతు..రైతు నేస్తం పథకంలో రుణమాఫీ మొదటి విడత సందర్భంగా 1 లక్ష రూపాయలు మాఫీ అవ్వుతుందని రైతుల కుటుంబాలకు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మా నియోజకవర్గ రైతుల తరుపున ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల రైతు సంఘ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రుణమాఫీ రద్దు పై హర్షం. Tpcc -స్టేట్ కో-ఆర్డినేటర్ తెల్లం నరేష్

*భద్రాచలం, జూలై 18, ప్రజా జ్యోతి*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుందని రైతుల రుణమాఫీ పట్ల తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విభాగం ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కో–ఆర్డినేటర్ తెల్లం నరేష్ వర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన నిధులను రైతు రుణ మాఫీ కే వినియోగించాలని ఆ డబ్బులను రైతులకు సంబంధించిన అప్పులకు మళ్లించకూడదని బ్యాంకర్లకు తెలియజేశారు. రుణమాఫీ కింద వచ్చిన నిధులను బ్యాంకర్లు జమ చేసుకొని భవిష్యత్తు అవసరాల కోసం రైతులకు వెంటనే రుణాలను మంజూరు చేయాలని లోన్లను ఇచ్చే విషయంలో ఎక్కడ అశ్రద్ధ చూపొద్దని సూచించారు. ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెడితే తమ ప్రభుత్వం ఊరుకోదని బ్యాంకర్లపై చెర్లు తీసుకునేందుకు వెనకాడదని అన్నారు. ఎన్నికల హామీని నెరవేర్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలకి అభినందనలు తెలిపారు. ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చరిత్రలో నిలిచిపోయే రోజని దేశ బ్యాంకింగ్ చరిత్రలోనే ఇంత పెద్ద మొత్తం ఒకేసారి రికవరీ కావడం ఓ చరిత్ర అని అన్నారు కార్పొరేట్ బ్యాంకింగ్ సెక్టార్ లోన్లు ఇంత పెద్ద మొత్తంలో ఒకేసారి రికవరీ కాలేదన్నారు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం బ్యాంకింగ్ వ్యవస్థకు పెద్ద ప్రోత్సాహం అన్నారు రుణమాఫీ పథకం అమల్లో బ్యాంకర్ల సహకారం రాష్ట్ర ప్రభుత్వం కోరుతుందన్నారు.

# టిడిపికి పూర్వ వైభవం రావడం ఖాయం





*ఇల్లందు, జులై 18, ప్రజాజ్యోతి:*

రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో టిడిపికి మరల పూర్వవైభవం రావడం ఖాయమని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు పేర్కొన్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ జెండా పండుగ కార్యక్రమాన్ని ఇల్లందు పార్టీ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న జెండా పండుగ ప్రతి నియోజకవర్గంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతంలో ఎంతో బలంగా ఉందని ముద్రగడ వంశీ ఆధ్వర్యంలో పార్టీ ముందుకు సాగుతుందని గతంలో ఇక్కడ ఎమ్మెల్యే మున్సిపాలిటీ కూడా గెలిచిన సందర్భాలు ఉన్నాయని చాలామంది పార్టీ నుండి వెళ్లిపోయినప్పటికీ కార్యకర్తల బలంతో పార్టీ ముందుకు సాగుతుందన్నారు. త్వరలో రాష్ట్ర నూతన అధ్యక్షుడిని జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిమిస్తారని, అదేవిదంగా సభ్యత నమోదు కార్యక్రమం ఉంటుందన్నారు. ముందుగా ఇల్లందు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి, ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ, మహబూబాబాద్, ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షులు కొండపల్లి రామచంద్రరావు, వాసిరెడ్డి రామనాథం, పాలేరు, అశ్వారావుపేట, పినపాక నియోజకవర్గాల ఇంచార్జ్ లు కొండబాల కరుణాకర్, కాట్రం స్వామి దొర, వాటం నారాయణ, లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మలేంపాటి అప్పారావు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాందావత్ రమేష్ బాబు, బయ్యారం అధ్యక్షులు కోటేశ్వరరావు, నాయకులు కారు నర్సన్న, శ్యామ్ తీవారి, కోమినేని సత్యనారాయణ, పుచ్చకాయల సత్యనారాయణ, దాసరి గోపాల్ కృష్ణ, కొబ్బరి శివ, హైమద్, కదారి నటరాజ్, జెకె జానీ, వాసం విజయ, జ్యోతి, పెంట్యాల శ్రీను, పిడమర్తి రమేష్, కమలాకర్, రాంబాబు, కత్తి సత్యం, పోలూరు రామారావు, నవీన్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ఎడతెరిపి లేని వానలు

## ఏజెన్సీ గ్రామాలకు నిలిచిన రాకపోకలు



*ములకలపల్లి, జూలై 18, ప్రజాజ్యోతి:*

తుఫాను ప్రభావంతో మండల వ్యాప్తంగా ఎడతెరపి లేకుండా వానలు కురుస్తున్నాయి. వానల ప్రభావం తో మండలంలోని వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. లోలెవల్ వంతెనలు ఉన్న గ్రామాల్లోని వాగులు వంతేనాలపై పొంగిప్రవహించడంతో ఆయా గ్రామాలలో రాకపోకలు నిలిచిపోయాయి. ముఖ్యంగా మండలంలోని చాపరాలపల్లి కుమ్మరిపాడు వాగు, ములకలపల్లి తల్లపాయి వద్ద పాములేరు వాగు, జగన్నాధపురం నుంచి జిన్నెల గూడెం వెళ్లే రహదారి లో ముత్యాలంపాడు వద్ద పాములేరు వాగులు చిన్నపాటి వర్షాలకే పొంగిపొర్లుతుంటాయి. గురువారం ఉదయం నుంచి కురుస్తున్న వర్షానికి ముత్యాలంపాడు వద్ద తాత్కాలికంగా ఏర్పాటు చేసిన డైవర్షన్ రోడ్డు కొట్టుకుపోయింది. దింతో ఉదయం నుంచి ఆ మార్గంలోని పలు గ్రామాలకు ప్రజలకు మండల కేంద్రంతో రాకపోకలు నిలిచిపోయాయి.



### అప్రోచ్ తెగిపోడంతో అవస్థలు

### జ్వరంతో బాధపడుతున్న చిన్నారిని వాగు దాటించిన కానిస్టేబుల్

ఉదయం నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షానికి ముత్యాలంపాడు వద్ద అప్రోచ్ నిర్మాణం తెగిపోవడంతో ఆ మార్గంలో ని జిన్నెలగూడెం, రాచన్నగూడెం, రాచన్నపేట, మోటుగూడెం తదితర గ్రామాల ప్రజలు తీవ్ర అవస్థలకు గురయ్యారు. రాచన్నపేట గ్రామానికి చెందిన పదకొండు నెలల బాబు బుధవారం రాత్రి నుంచి తీవ్ర జ్వరం తో ఇబ్బంది పెడుతున్నారు. గురువారం ఉదయం బాబు తల్లిదండ్రులు ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు ఆటోలో బయలుదేరగా ముత్యాలంపాడు వద్దకు చేరుకునే సరికి వంతెన తెగిపోవడంతో బాబును ఆసుపత్రికి తీసుకువెళ్ళే పరిస్థితి లేకుండాపోయింది. గంటలు గడుస్తున్నా వాగు ఉధృతి తగ్గకపోవడంతో వర్షంలోనే వారు వాగొడ్డున ఆటోలో ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. అక్కడే విధులు నిర్వహిస్తున్న స్థానిక కానిస్టేబుల్ తిరుపతి విషయం తెలుసుకుని, జేసిబి సహాయంతో తెగిపోయిన అప్రోచ్ పై బండ రాళ్లు పేర్చి అవతలి ఒడ్డుకు వెళ్లి బాబును, బాబు తల్లిదండ్రులను వాగు దాటించి ఆసుపత్రికి తరలించేందుకు సహకరించారు.

# యువతలో మార్పు తో డ్రగ్స్ వాడకాన్ని అడ్డుకట్ట : ఎస్ఐ రాణా ప్రతాప్

*జూలూరుపాడు, జులై 18, ప్రజాజ్యోతి;*

మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్దాలపై భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో గురువారం జూలూరుపాడు మండల కేంద్రంలోని సాధన జూనియర్ కాలేజీలో జూలూరుపాడు ఎస్ఐ రాణా ప్రతాప్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రాణా ప్రతాప్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం కరోనా వైరస్ కంటే అత్యంత భయంకరమైనదని అన్నారు. డ్రగ్స్ వినియోగం సమాజంలో అతి పెద్ద సమస్యగా మారిందని, ముఖ్యంగా యువత వాటి బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉండన్నారు. చెడు స్నేహాల వలన మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్న యువత తమ భవిష్యత్తును తామే నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల అమ్మ కాలు, వినియోగం వంటివి గుర్తిస్తే 14500 టోల్ ఫ్రీ నెంబర్కు సమాచారం అందించాలని కోరారు. డ్రగ్స్ వినియోగంపై యువతను చైతన్యవంతం చేయాలి అని కాలేజీ యాజమాన్యానికి సూచించారు. అలాగే యువతలో మార్పు తీసుకురావడం ద్వారానే డ్రగ్స్ వాడకాన్ని అరికట్టడం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు ఏఎస్ఐ తిరుపతిరావు, హెడ్ కానిస్టేబుల్ దయానంద్, శ్రీనివాస్ రెడ్డి కానిస్టేబుల్స్ వెంకటేశ్వర్లు సురేష్, కాలేజ్ ప్రిన్సిపాల్ కోట వెంకటేశ్వర్లు, కత్తి నరసింహారావు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే కూనంనేని







### కూనంనేని సమక్షంలో 100 కుటుంబాలు సీపీఐలో చేరిక

*పాల్వంచ, జూలై 18, ప్రజాజ్యోతి:*

వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధుల పట్ల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సూచించారు. గురువారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో గాజులగూడెం పూసల తండా, ఇందిరా నగర్ కాలనీ ప్రశాంత్ నగర్ కాలనీ కేశవాపురం ప్రాంతాల నుండి చింత వెంకటరావు, బట్టు బద్రు, బానోత్ శీను, బట్టు వీరన్న, బట్టు పూర్ణమ్మ మాలోత్ పద్మల ఆధ్వర్యంలో సీపీఐ లో 100 కుటుంబాలు చేరారు. పార్టీలో చేరుతున్న వారికి సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా ఎర్ర కండువా కప్పి పార్టీలోని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు సేవలందించడం ద్వారా కొత్తగూడెం నియోజకవర్గంలో పార్టీతో పాటు ప్రజా సంఘాలని విస్తరింప చేయాలని అన్నారు. నియోజకవర్గ పరిధిలో ప్రతి పల్లెకు, బస్తీకి కావాల్సిన రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ సౌకర్యం, తాగునీటి సౌకర్యం వంటి కనీస మౌలిక వసతులు కల్పించేవరకు విశ్రమించబోనని స్పష్టం చేశారు. గడిచిన ఏడునెలల కాలంలో నియోజకవర్గ పరిధిలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని, కొన్ని పనులు నిర్మాణ దశలో ఉండగా మరికొన్ని పూర్తయ్యాయని తెలిపారు. నియోజకవర్గానికి మునెపెన్నడూ లేనివిధంగా ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి నిధులు మంజూరి చేయించడం జరిగిందని తెలిపారు. పార్టీలో చేరుతున్న నాయకులు, కార్యకర్తలు ప్రజాసంఘాలు భాధ్యత తీసుకొని ప్రజా సేవలో నిమగ్నం కావాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబు, మండలం కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, డి సుధాకర్, మాజీ కౌన్సిలర్ చెన్నయ్య, నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, శనగరపు శ్రీనివాస్, ఇట్టి వెంకట్రావు, ముత్యాల కిరణ్ కుమార్, ఎండీ పాషా, జకరయ్య, వైఎస్ గిరి, ఎస్సే రెహమాన్, కరీం, రాకేష్, కోటి నాగేశ్వరరావు, ఇరుకులపాటి సుధాకర్, రంజిత్, జరుపుల మోహన్, కొత్త సురేష్, బొమ్మగాని సత్యనారాయణ, ఆవుల సతీష్, కురు రమేష్, కృష్ణమూర్తి, శంక ర్, గౌస్ పాషా, ఆదినారాయణ, మాజీ సర్పంచులు భూక్య విజయ్, బాదావత్ శ్రీను పాల్గొన్నారు.

# రైతు రుణ మాఫీ పై హర్షం వ్యక్తం చేసిన రైతులు





### కాంగ్రెస్ పార్టీ అంటే రైతు పక్షపాత ప్రభుత్వం.. జిల్లా కాంగ్రెస్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి..

*జూలూరుపాడు, జులై 18, ప్రజాజ్యోతి*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్రంలో రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు గురువారం రాష్ట్ర ప్రభుత్వం రుణ మాఫీ విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు లేళ్ల వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్ ఆధ్వర్యంలో జూలూరుపాడు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు, రైతులు కెక్ కట్ చేసి, మిఠాయిలు పంచి, బాణాసంచాలు కాల్చారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు హామీ నిలబెట్టుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ అంటే రైతు పక్షపాత ప్రభుత్వమని రైతాంగానికి పెద్దపీట వేయడంలో కాంగ్రెస్ పార్టీకి మించిన మరొక రాజకీయ పార్టీ లేదని గతంలో ఎన్నో పార్టీలు రైతుల పట్ల కపట ప్రేమ చూపించారు తప్ప వారిని ఆదుకునే ప్రయత్నం ఎన్నడూ చేయలేదని లేళ్ల వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం 500కే గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు ఇలాంటి సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో ఎంతో విశ్వసనీయత పెరిగిందని ఇక రాబోయే కాలంలో ప్రజల ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమంలో దూసుకుపోతుందని ధీమా వ్యక్తం చేస్తున్నామని తెలిపినారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మధుసూదన్ రావు , నున్న కృష్ణయ్య , ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, మోదుగు రామకృష్ణ, పోతురాజు నాగరాజు, మిరియాల కిరణ్, కొదుమూరి కోటేశ్వర రావు, దేవరకొండ కిరణ్ ,భూక్యా అమ్రు, మద్దిశెట్టి వంశీ, అజ్మీర రాం బాబు, రాందాస్ , మంద సురేష్, ఆనగంటి లక్ష్మి , మైబు, మాదుగుల నాగరాజు, నిమ్మటూరి కనకయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి విపత్తులు వరదలు పై అవగాహన కార్యక్రమం



*బూర్గంపాడు, జూలై 18, ప్రజాజ్యోతి;*

ప్రకృతి విపత్తుల సమయంలో ఎలా వ్యవహరించాలి గోదావరి వరదలు సమయంలో మనల్ని మనం ఎలా రక్షించుకోవాలి అనేదానిపై మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ విపత్తుల నివారణ బృందం గోదావరి వరదల పై కమ్యూనిటీ అవగాహన సంసిద్ధత వంటి పలు అంశాల పై అవగాహన కల్పించారు. విపత్కర పరిస్థితి ఎదురైనప్పుడు ఎలా వ్యవహరించాలి అనేదానిపై సందేశాత్మకంగా వివరించారు. వరదల్లో చిక్కుకున్న వారిని అక్కడున్న పరికరాలతో వారిని ఎలా బయటికి తీసుకురావాలి అనేదానిపై అవగాహన కల్పించారు. ఈత రానివారు నీళ్లలో మునిగిపోతుంటే వారిని ఎలా రక్షించాలి అనేదానిపై వివరంగా తెలియజేశారు ప్రతి ఏటా మండలం లోని పలు గ్రామాలు గోదావరి వరద ముంపుకు గురవుతున్నాయని వరదలు సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు కాగా ఈ అవగాహన కార్యక్రమం ముంపుకు గురయ్యే ప్రాంతాల ప్రజలకు తెలిసే విధంగా ఏర్పాటు చేస్తే బాగుండేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డి, ఎస్సై రాజేష్, కళాశాల ప్రిన్సిపల్ చిన్న్యా, కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ , అధ్యాపకులు నాగేశ్వరావు ,నరేష్ గ్రామ పంచాయతీ ఈఓ సమ్మయ్య, ఎంపీఓ సునీల్ శర్మ ,సారపాక ఈవో మహేష్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు వేదిక లో రుణమాఫీ సంబరాలు



*ఆళ్ళపల్లి, జులై 18, ప్రజాజ్యోతి*

మండల కేంద్రం లో గురువారం మధ్యాహ్నం 3:00 గంటలకు రైతు వేదిక లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి రుణమాఫీ లాంచనంగా ప్రారంభము జరిగింది ప్రజా ప్రతినిధులతో మరియు లబ్ధిదారులతో ఏవో రామారావు ముఖాముఖి మాట్లాడారు. ఈ మొదటి విడత లక్ష ఋణ మాఫీ లో మండలం లో 638 మంది లబ్ది పొందారు. ఈ కార్యక్రమంలో ఏవో. రామారావు. జడ్పిటిసి. కొమరం హనుమంతరావు. వైస్ ఎంపీపీ రేస్ ఎల్లయ్య. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామ నరసయ్య మాజీ ఎంపీపీలు పాపారావు సమ్మయ్య నాయకులు వాసన శ్రీకాంత్ వెంకన్న శ్రీను ఇల్లందు విద్యుత్ శాఖ ఏడిఏ కోటేశ్వరరావు. ఏ ఈ ఓలు విజయ్ వంశీ అరుణ. మండల అధికారులు మండల రైతులు తదితరులు ఈ సంబరాల్లో పాల్గొన్నారు.

# గ్రామంలో రైతు సంబరాలు

## సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

*జూలూరుపాడు, జులై 18, ప్రజాజ్యోతి;*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం రూ.2 లక్షల రుణమాఫీలో భాగంగా రూ. లక్ష మాఫీకి చర్యలు తీసుకోవడంపై పాపకోల్లు రైతులు, కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామంలో వైఎస్ఆర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ..గత భారాస ప్రభుత్వం 10 ఏళ్ల పరిపాలనలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2 లక్షల ణమాఫీ చేస్తామని చెప్పి.. మొదటి విడతగా రూ. లక్షలోపు రుణమాఫీకి శ్రీకారం చుట్టారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రోకటి సురేష్, రామిశెట్టి రాంబాబు, సొసైటీ డైరెక్టర్ పాపిని వెంకయ్య రామిశెట్టి వీరయ్య తాళ్లూరు వీరయ్య , తాళ్లూరి వీరయ్య, బాదావత్ లక్ష్మణ్, పాలేపు నరసింహారావు ,తోట రాము, లేగల నరసింహారావు, పాపిని మధు కిరణ్ , రామిశెట్టి నరేందర్, రావట్ల నరేష్ చారి , రాయి సాయి గుమ్మడి హరి పూరేటి ఉదయ్ ,నరేష్, మద్దిశెట్టి శివ తదితరులు పాల్గొన్నారు.



## రైతు రుణమాఫీ చేసి ఎన్నికల వాగ్దానం నిలబెట్టుకున్న సీఎం



**బూర్గంపాడు, జులై 18 ప్రజాజ్యోతి**

రైతు రుణమాఫీ చేసి ఎన్నికల వాగ్దానం నిలబెట్టుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన బూర్గంపాడు అంబేద్కర్ కూడలి నందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన నిధులను రైతు రుణమాఫీ కే వినియోగించాలని ఆడబ్బులను రైతులకు సంబంధించిన అప్పులకు మళ్లించకూడదని బ్యాంకర్లకు తెలియజేశారు. రుణమాఫీ కింద వచ్చిన నిధులను బ్యాంకర్లు జమ చేసుకొని భవిష్యత్తు అవసరాల కోసం రైతులకు వెంటనే రుణాలు మంజూరు చేయాలని విషయంలో ఎక్కడ అశ్రద్ధ చూపించవద్దని సూచించారు. ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెడితే తమ ప్రభుత్వం ఊరుకోదని బ్యాంకర్లపై చర్యలు తీసుకునేందుకు వెనకాడరని తెలిపారు. ఎన్నికల హామీ నెరవేర్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర గృహ, సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి లకు అభినందనలు తెలిపారు. ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చరిత్రలో నిలిచిపోయే రోజు అని దేశ బ్యాంకింగ్ చరిత్రలోనే ఇంత పెద్ద మొత్తం ఒకేసారి రికవరీ కావడం ఓ చరిత్ర అని అన్నారు. కార్పొరేట్ బ్యాంకింగ్ సెక్టర్ లోను ఇంత పెద్ద మొత్తంలో ఒకేసారి రికవరీ కాలేదు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం బ్యాంకింగ్ వ్యవస్థకు పెద్ద ప్రోత్సాహం అన్నారు. రుణమాఫీ పథకం అమల్లో బ్యాంకర్ల సహకారం రాష్ట్ర ప్రభుత్వం కోరుతుందన్నారు. రైతులు ఇబ్బంది పడకుండా బ్యాంకర్లు చూడాలని చిన్న చిన్న పొరపాట్లు కూడా జరగకుండా చూసుకోవాలని సూచించారు. ఇది పండగ రోజు పండగల రుణమాఫీ జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు తాళ్లూరి చక్రవర్తి, మాజీ జెడ్పిటిసి బట్ట విజయ గాంధీ, నియోజకవర్గ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, మండల కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ఇంగువ రమేష్, మాజీ లక్ష్మీపురం ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన రాజు



**జూలూరుపాడు, జులై 18 ప్రజాజ్యోతి:**

జూలూరుపాడు మండలంలోని పుల్లుడు తండాకు కు చెందిన లావుడియా శాంతి ఇటువలె ఓ ప్రమాదంలో అనారోగ్యపాలై మంచానికే పరిమితమైనది. విషయం తెలుసుకున్న జెపిఆర్ఎస్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఇడుపుల రాజు మానవతా దృక్పథంతో ఆ కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. అతి చిన్న వయసులోనే జె పి ఆర్ ట్రస్ట్ స్థాపించి పేదలకు వికలాం గులకు ట్రస్టు ద్వారా సేవ చేస్తూ పేదల మన్నలను పొందుతున్నారు. ఈసందర్భంగా రాజును మండల ప్రజలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రామిశెట్టి నరేందర్. గుమ్మడి హరి. పురేటి నరేష్‌చారి తదితరులు పాల్గొన్నారు.

## సెకండ్ ఏఎన్ఎంలకు పర్మినెంట్ ఉద్యోగ అవకాశం కల్పించాలని

### హెల్త్ మినిస్టర్ కి వినతి పత్రం అందజేత

**కొత్తగూడెం, జులై 18, ప్రజాజ్యోతి;**

రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రదేశంలో గత 17 సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతో కుటుంబాల్ని పోషించుకుంటూ గ్రామాలల్లో రేయి పగలు అనే తేడా లేకుండా సెకండ్ ఏఎన్ఎం లుగా విధులు నిర్వహిస్తున్నాము, కరోనా సమయంలో కూడా చావుకి ఎదురొడ్డి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా వైద్య సేవలు అందించాము, కొంతమంది కరోనా సమయంలో సెకండ్ ఏఎన్ఎంలు కూడా కరోనా కాటుకి బలైన వారు కూడా ఉన్నారు, గత ప్రభుత్వంలో రెగ్యులరైజేషన్ చేస్తాము అని హామీ ఇచ్చి మాట తప్పిన్నారు, మమ్మల్ని పర్మినెట్ (ఉద్యోగ అవకాశం) కల్పించాలని వివిధ దశలుగా తెలంగాణ సెకండ్ ఏఎన్ఎం యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జోరు వానలో సైతం లెక్కచేయకుండా జిల్లా కలెక్టరేట్ ఎదుట కొన్ని నెలలుగా ధర్నాలు చేపట్టడం జరిగింది, ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మేము నిర్వహిస్తున్న ధర్నా చౌక్ వద్దకు వచ్చి సంఘీభావం తెలిపారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సెకండ్ ఏఎన్ఎం లను పర్మినెంట్ చేస్తామని స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది. హామీలో భాగంగా రాష్ట్ర హెల్త్ మినిస్టర్ దామోదర్ రాజనర్సింహ గారిని ఈరోజు తెలంగాణ సెకండ్ ఏఎన్ఎం యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులో కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది ,మినిష్టర్ గారు మా సెకండ్ ఏఎన్ఎం సమస్యలు పూర్తిగా తెలుసుకున్నారు, వారు స్పందించుతూ మీది న్యాయమైన హామీ నని త్వరలోనే మీ సమస్యను పరిష్కరిస్తానని స్పష్టమైన హామీ ఇవ్వడం పట్ల సెకండ్ ఏఎన్ఎంలు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎంలు పార్వతి, అరుణ, ప్రియాంక, మధురిమ, సత్యవతి, ప్రవేణ, జ్యోతి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు ..



## రైతు రుణమాఫీ నిధుల విడుదల




**టేకులపల్లి, జూలై 18, ప్రజాజ్యోతి:**

మండలంలోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్ నందు ఉన్న రైతు వేదికలో రైతు రుణమాఫీ నిధుల విడుదల పండుగ ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ నిధులు విడుదల ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ కొత్త చరిత, తెలంగాణ ప్రభుత్వం సాధించిన సరికొత్త ఘనత అన్నారు. రూ. 1.50 లక్షల అప్పు ఉన్న వారికి ఈ నెలకరులోగా, రూ. రెండు లక్షలు అప్పు ఉన్న వారికి అగస్టు 15 లోపు అమలు చేయడం జరుగుతుందన్నారు. రైతు రుణమాఫీ తెలంగాణ రైతాంగానికి శుభదినమని, ఎన్నో ఏళ్ళుగా అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతు దిక్కుతోచక నిస్సహాయ స్థితిలో ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితి ఏ రైతులకు రాకుండా మానవీయ కోణంలో ఆదుకోవాలని రైతులకు రుణవిముక్తి కలిగించాలని రైతులకు గౌరవప్రదమైన జీవితం ఇవ్వాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతి రైతుకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని వాగ్దానం చేసి అమలు చేస్తుందన్నారు. పెట్టుబడి సాయానికి రైతు భరోసా పంటలను రక్షించటానికి వ్యక్తిగత పంట భీమా రైతు అకాల మరణం చెందితే రైతు భీమా పండిన పంటలు దళారుల పాలుకాకుండా గిట్టుబాటు ధర ఇచ్చి కొనుగోలు చేయటం వ్యవసాయాన్ని పండగలా చేయటానికి రూ. 500ల బోనస్ రైతుకు వృద్ధాప్యంలో పింఛను రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు ఇచ్చే వాగ్ధానం అన్నారు. ఇలాంటి ప్రభుత్వం కావాలో వద్దో మీరే నిర్ణయించుకోవాలని కోరారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిండు మనస్సుతో ప్రజలు ఆశీర్వదించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోరం సురేందర్, మహిళా ఉపాధ్యక్షులు బండ్ల రజిని, ఎంపీపీ భూక్య మౌనిక, వైస్ ఎంపీపీ ఉండేటి ప్రసాద్, మండల అధ్యక్షుడు భూక్య దేవా నాయక్, మాజీ సర్పంచ్ రెడీ నాయక్, బద్రు నాయక్, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు తదితరలు పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన జిల్లా స్థాయి సన్నాహక సమావేశం



**టేకులపల్లి, జూలై 18, ప్రజాజ్యోతి:**

మండల కేంద్రంలోని సేవాఘడ్ నందు గురువారం సేవాలాల్ సేన జిల్లా స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఆంబోతు రాంబాబు నాయక్ పాల్గొని మాట్లాడుతూ ఆగష్టు 9న హైదరాబాద్ సరూర్ నగర్ లోని బాబు జాగ్జీవన్ రామ్ భవన్ లో సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభను ఆయా జిల్లాల కమిటీ నాయకులు, మండల కమిటీ నాయకులు, అనుబంధ కమిటీ నాయకులు, శ్రేయోభిలాషులు, మేధావులు, విద్యావంతులు, మహిళలు కళాకారులు, గురువులు, జాతి మనుగడ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమసిద్ధమై అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం రాష్ట్ర మహాసభ కరపత్రాలను విడుదల చేశారు. 10 శాతం గిరిజన రిజర్వేషన్ పెంపు జీవో నెంబర్ 33 కు చట్టబద్ధత కల్పించాలని, అన్ని రంగాల్లో అమలు చేయాలని అలాగే ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 3 ను పునరుద్ధరించి కొనసాగించాలన్నారు. నూతనంగా ఏర్పడ్డ తండా గ్రామపంచాయతీలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించాలని, తండా అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన ప్రతి హామీని వెంటనే అమలు చేయాలని కోరుతూ గిరిజన లంబాడీలకు అన్ని రంగాలలో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా నూతన కమిటీని ప్రకటించారు. ఈ సమావేశంలో ప్రణాళిక కమిటీ చైర్మన్, త్రిసభ్య కమిటీ చైర్మన్ ధరావత్ ప్రేమ్ చంద్ నాయక్, రాష్ట్ర కోకన్వీనర్ రేఖ్య నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి రాథోడ్, జిల్లా అధ్యక్షు ధరావత్ సురేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి గుగులోత్ బద్రు నాయక్, లావుడ్యా వెంకటేష్ నాయక్, ఉపాధ్యక్షులు బానోత్ గణేష్ నాయక్, బోడ రమేష్ నాయక్, నవీన్ రాథోడ్ అధికార ప్రతినిధి బానోత్ నాగరాజు నాయక్, కార్యదర్శి బాదావత్ సురేష్ నాయక్, గౌరవ అధ్యక్షులు అజ్మీర బాబు నాయక్, గౌరవ సలహాదారులు గన్న నాయక్ లను నియమించారు.

## మాదకద్రవ్యాల నియంత్రణ పై అవగాహన సదస్సు

**ములకలపల్లి, జూలై 18, ప్రజాజ్యోతి:**

మాదకద్రవ్యాల నియంత్రణపై పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ సిఐ వినయ్ కుమార్ తో కలసి మండల కేంద్రంలో గురువారం స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో నేడు మత్తు పదార్ధాలు వల్ల అనేక మంది తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. మాదకద్రవ్యాలకు బానిసలైన వారు విచక్షణ కోల్పోయి దొంగతనాలు, అనేక నేరాలకు పాల్పడుతున్నారన్నారు. సమాజంలో గంజాయి, వంటి మత్తు పదార్ధాల ను నియంత్రించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎవరైనా ప్రభుత్వం నిషేధించిన మత్తు పదార్ధాలను విక్రయించిన, సేవించే వారి సమాచారం తెలిస్తే స్థానిక పోలీసులకు, డైల్ 100 కు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో పడుతున్నారని, సైబర్ నేరగాళ్లు సామాజిక మాధ్యమాల్లో ఇచ్చే ప్రకటనలు నమ్మి మోసపోవద్దని అన్నారు. సామాజిక మాధ్యమాలలో వ్యక్తి గత సమాచారం, చిత్రాలను అప్లోడ్ చేయరాదని సూచించారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వారు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి పిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.




